వైనేటి
కడప-అన్నమయ్య
తెలుగు దాలీయ దినపత్రిక
వార్త
శనివారం 10 జనవరి 2026

## గండికోట ఉత్సవాల నిర్వహణకు ముమ్మర ఏర్పాట్లు

### - ఏర్పాట్లు వేగవంతంగా పూర్తి చేయండి : కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

**జమ్మలమడుగు, జనవరి 9, ప్రభాతవార్త:**

జిల్లా సాంస్కృతిక, పర్యాటకశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం గండికోట ఉత్సవాల నిర్వహణ ఈ నెల 11, 12, 13 తేదీల్లో గండికోట కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న గండికోట ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీ లోపు ఉత్సవాలు పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రధాన వేధిక, కమాండ్ కంట్రోల్ రూం, స్టాల్స్ పార్కింగ్ ప్రదేశాలు, టెంట్‌హౌస్‌లు, అక్కడ కనీస సదుపాయాలు, పారిశుద్ధ్యం తదితర ఏర్పాట్లపై పూర్తిస్థాయి దృష్టి సారించాలని ఆదేశించారు. గండికోట ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు తయారు చేసిన కార్యాచరణ ప్రణాళిక మేరకు ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ ఏర్పాట్ల పర్యటనలో రాజంపేట సబ్ కలెక్టర్ భావన, ఇన్‌ఛార్జి జేసీ మరియు డీఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, జిల్లా అధికారులు, ఆర్డీఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గ్రామీణ సంస్కృతికి వేదిక.. యల్లటూరుకు ఆహ్వానం

**నందలూరు, జనవరి 9ప్రభాత వార్త :**

గ్రామీణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకైన సంక్రాంతి పండుగ సందర్భంగా నాగిరెడ్డిపల్లి లో నిర్వహించనున్న కార్యక్రమానికి రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు, యల్లటూరు శివరామ రాజు ను నాగిరెడ్డిపల్లి యూత్ సభ్యులు ఆహ్వానించారు. గ్రామీణ జీవన శైలిని ప్రతిబింబించేలా గ్రామీణ కళలు, సంప్రదాయ ఆటలు, సాంస్కృతిక ప్రదర్శనలకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి యూత్ సభ్యులు మణి, నారాయణ, వెంకటేశు, రెడ్డయ్య, కొండయ్య, శివ, చిన్న, తేజ, నవీన్, సుబ్రహ్మణ్యం, రవి, సాయి, విజయ్, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

# బద్వేలులో సంతరించుకున్న సంక్రాంతి శోభ

- సంక్రాంతి ఉట్టిపడేలా కాంతిని వెదజల్లిన రంగవల్లులు
- ముగ్గుల పోటీలకు పెద్ద ఎత్తున హాజరైన మహిళలు
- 'వార్త' దినపత్రిక ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలు

**బద్వేలు , జనవరి 09 ప్రభాతవార్త :**

సంక్రాంతి సంబరాలు వార్త దినపత్రిక ఆధ్వర్యంలో మహిళలు తీర్చిదిద్దిన రంగవల్లులతో సంక్రాంతి శోభ వెల్లివిరిసింది. రంగవల్లిలో పోటీలు పడేందుకు మహిళలు పెద్ద ఎత్తున ఇతర ప్రాంతాల నుంచి పోటీలో పాల్గొన్నారు. మహిళలు వేసిన ముగ్గులలో సంక్రాంతి ఉట్టిపడేలా తీర్చిదిద్దిన తీరును చూసి ప్రతి ఒక్కరూ వార్త ఆధ్వర్యంలో ఇంత పెద్ద ఎత్తున జరపడం పట్ల ఆశ్చర్యానికి గురయ్యారు. ప్రతి ఏటా వార్త దినపత్రిక ఆధ్వర్యంలోనిర్వహించే ఈ పోటీలలో మహిళలు తమ ప్రతిభను చాటుకునేందుకు పోటీపడి రంగవల్లులు తీర్చిదిద్దడాన్ని చూసిన ప్రతి ఒక్కరూ ఆకర్షితులయ్యారు. అనుకున్న దానికన్నా ఎక్కువమంది మహిళలు పాల్గొనడం వారికి ఎలాంటి లోటు లేకుండా ఏర్పాట్లు చేయడంలో వార్త నిర్వాహకులు సర్వంసిద్ధమయ్యారు. ఆశ్చర్యానికి గురైన మహిళలకు పోటీలలో పాల్గొనే విది విదానాలు చెప్పడంతోపాటు న్యాయ నిర్ణేతల పర్యవేక్షణలో నిక్కచ్చిగా ఎలాంటి బేదాలు లేకుండా ఈ పోటీలు నిర్వహించిన తీరును చూసి వార్త దినపత్రికను అభినందించారు. ప్రజలలో ఈ సంక్రాంతి నాడు ముగ్గుల పోటీలలో వార్త అందనంత ఎత్తుకు ఎదిగిన తీరు వచ్చిన ప్రతి మహిళ వార్త దినపత్రిక ఆధ్వర్యంలో ఇంత పెద్ద కార్యక్రమం చేపట్టి ఇన్ని బహుమతులు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని ,ఎక్కడికి వెళ్లినా ఏదో ఒక లోపం ఉంటుంది కానీ ప్రతి ఏటా వార్త దినపత్రిక ఆధ్వర్యంలో నిర్వహించే పోటీలలో ఎలాంటి లోపాలు లేకుండా వాటిని సరిదిద్ది ప్రతిభ ఉన్నవారికే పట్టం కట్టి బహుమతులు ఇవ్వడం పట్ల మహిళలంతా సంతోషం వ్యక్తం చేశారు. పాల్గొన్న మహిళలు కొంతమంది మాట్లాడుతూ సంక్రాంతి వస్తుందంట వార్త దినపత్రిక వారు ఎప్పుడు పోటీలు నిర్వహిస్తారా అని ఎదురు చూస్తుంటామని ప్రతిభనుచాటేందుకు ఇదోక ప్రోత్సాహకరంగా ఉంటూ మాలోని ప్రతిభను వెలికితీసేలా పోటీలు నిర్వహించడం అభినందనీయం.

### మన సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా రంగవల్లులు

**-'వార్త' మేనేజర్, బ్యూరో రఘునాథ్ :**

మన మూలాలు, సంస్కృతిసాంప్రదాయాలు ఉట్టి పడేలా మరియు వాటిని ఏమాత్రం మరువకుండా ఉండేందుకు వార్త దినపత్రిక ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలలో రంగవల్లులు పోటీలు నిర్వహించడం జరిగింది. ప్రతి యేటా పెరుగుతున్న వార్త దినపత్రిక ఆధ్వర్యంలో నిర్వహించే రంగవల్లులకు ఆదరణ పెరుగుతుండడం అభినందనీయమన్నారు. ఈ పోటీలలో భాగంగా ఈ సారి పెద్ద ఎత్తున మహిళలు పాల్గొనడం సంతోషకరం అని వార్త మేనేజర్, బ్యూరో రఘునాథ్ అన్నారు. 'వార్త' ఎండీ గౌరవ్ సంఘీ ఆదేశాల మేరకు సంక్రాంతి సంబరాలు నిర్వహించి సాంప్రదాయాలకు నిలయంగా మారిన రంగవల్లుల పోటీలలో మహిళల ప్రతిభకు పట్టం కట్టడం జరుగుతుందన్నారు. 'వార్త' యాజమాన్యం ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళడమే గాక నిరంతరాయంగా ప్రజల్లో ఉంటూ చెరగని ముద్ర వేసుకోవడమే గాక ప్రజలందరి మన్ననలు పొందిందన్నారు. ఈ పోటీలకు ప్రతి ఒక్కరి సహకారంతో పాటు, వార్త ఆధ్వర్యంలో నిర్వహించే రంగవల్లుల పోటీలలో పాల్గొనే మహిళలందరికీ ప్రోత్సాహక బహుమతులకు సహకరించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. వార్త ఎప్పుడూ ప్రజల ముంగింట ఉంటుందని, వాటికి నిదర్శనమే ఈ రోజు ఇంత మంది మహిళలు పాల్గొనడం గొప్ప విషయం అన్నారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ విజయం సాధించినట్లేనని, ఏ ఒక్కరూ నిరుత్సాహ పడకూడదని వారు అన్నారు.

### పత్రికా కథనాలలోనే కాదు మహిళల ప్రతిభను వెలికితీయడంలో 'వార్త ' ముందంజ: బీజేపీ పార్లమెంటు కడప కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు :-

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేస్తున్న వార్త దినపత్రిక నిజాలను నిర్భయంగా వెలికితీయడంలో అందరి మన్ననలు అందుకోవడమే కాదు, మనసంస్కృతి, సాంప్రదాయాలను వెలికి తీయడంలోను వార్త ముందంజలో ఉండడం అభినందనీయం. ఇది ఇలాగే కొనసాగించి ప్రజామన్ననలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. సంక్రాంతి రాకముందే వార్త ఆధ్వర్యంలో నిర్వహించే ముగ్గుల పోటీలు శోభను నిర్వహించుకున్నాయి. ఈ పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళ ప్రతిభను చాటుకునేందుకు ముందుకురావడం వారు వేసిన రంగవల్లులు చూసి ప్రతి ఒక్కరూ ఆశ్చర్య పడేలా పోటీలో మహిళలు పాల్గొన్నారు. వార్త దినపత్రిక ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఈ రంగ వల్లుల పోటీలు నిర్వహిస్తున్నప్పటికీ మమ్మల్ని కూడా ఈ పోటీలలో భాగస్వామ్యం చేసి మా చేత వారికి బహుమతులు అందించడం ఆనందదాయకమన్నారు.

### మహిళలకు ప్రతిభకు పెద్దపీట :

### మార్కెట్‌యార్డు చైర్మన్ సుప్రజ, వైస్‌చైర్మన్ రవీంద్రారెడ్డి:

సంక్రాంతి అంటేనే మహిళలు ఇంటిముందు రంగులు వేసి తన ప్రతిభను చాటుకునేందుకు సిద్ధమవుతారు. కానీ వార్త ఆధ్వర్యంలో ఈ పోటీలు పెట్టి ప్రతి మహిళను ఒక చోటికి చేర్చి వారి ప్రతిభకు పెద్దపీట వేయడం చాలా గొప్ప విషయమన్నారు. వార్త యాజమాన్యం ఈకార్యక్రమం ఇన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తూ వారిలో పోటీతత్వాన్ని పెంచేందుకు ఈ రంగవల్లులు నిర్వహించడం , మహిళలు ఇంత పెద్ద ఎత్తున పాల్గొని పోటీపడుతూ ఒకరిని మించి ఒకరు రంగవల్లులు తీర్చిదిద్ది సంక్రాంతి రాకముందే ఈ రంగవల్లులతో శోభను సంతరించుకునేలా ఏర్పాటుచేయడం అభినందనీయం. ఇలాంటి పోటీలు మహిళలకు నిర్వహిస్తుంటే వారిలో చైతన్యం వచ్చి ఇలాంటి ముగ్గుల పోటీలలో పాల్గొని వారి ప్రతిభకు బహుమతులు అందినపుడు రెట్టింపు ఉత్సాహంతో ఏటా ఈ పోటీలలో పాల్గొనడం జరుగుతుంది. మార్కెట్‌యార్డు సెక్రటరీ మేడా మురళి మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలు ముందుండాలనే ఉద్దేశ్యంతో వార్త నిర్వహించిన ఈ ముగ్గుల పోటీలలో మహిళలు పాల్గొనడం శుభ పరిణామం

**న్యాయ నిర్ణేతలు :** 34వ వార్డు కౌన్సిలర్ పూనిపర్తి ఉమ, పబ్బతి శ్రీదేవి,

పత్తి సూర్యప్రభ, అక్కిశెట్టి జ్యోతిర్మయి, లలిత, ముగ్గులను పరిశీలించి ప్రథమ, ద్వితీయ, తృతీయ నుంచి 7 మంది వరకు విజేతలను ప్రకటించడం జరిగింది.

**మొదటి బహుమతి :** బీజేపీ జిల్లా పార్లమెంటు కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు సహకారంతో వాషింగ్ మెషిన్‌ను శ్వేత, రెండవ బహుమతి సుజుకి షోరూం కుండా పవన్‌కుమార్ దాస్ సహకారంతో 40 ఇంచి ఎల్ ఈడి టీవీని రమాదేవికి, మూడవ బహుమతి జూటూరు డిజిటల్స్ మదుసూధన్ సహకారంతో ఫ్రిజ్‌ను అరుణ, నాలుగవ బహుమతి పద్మావతి ఫర్నిచర్ అరవ శ్రీనివాసులు సహకరంతో వి.లక్ష్మి, ఐదవ బహుమతి బోరెడ్డి జగదీశ్వరరెడ్డి సహకరంతో పి.మంజుల కుట్టుమిషన్, ఆరవ బహుమతి నిహాల్ ఎంటర్ ప్రైజస్ రాజేంద్ర సహకారంతో మిక్స్ గ్రైండర్, ఏడవ బహుమతి కాస్మోటాలజి బ్యూటిషియన్ ఆవులసుజితచే కూలర్‌ను జి.జ్యోతిలకు అందించడం జరిగింది. ఫ్రెండ్స్ బ్యాచ్ కమిటి సభ్యులు కాలువ చెన్నయ్య, పెద్ది సుధాకర్, యర్రం రెడ్డి, శిరిగిరి వెంకటేశ్వర్లు, దాదాపీర్, పబ్బతి సత్యనారాయణ, పబ్బతి చంద్రశేకర్, ఈగ సుబ్బారెడ్డి, సునీల్‌కుమార్, శేఖర్‌రాయల్, నరసింహా, అనిల్‌కుమార్, శేఖర్‌బాబు, తుమ్మలపెంట సుధాకర్, సుంకు రామక్రిష్ణ, రాచకొండు సుబ్బరాయుడు వారి సహకారంతో ముగ్గుల పోటీలలో పాల్గొన్న పలువురికి ప్రత్యేక విందును ఏర్పాటు చేశారు. అలాగే కన్సోలేషన్ బహుమతులు, డెకరేషన్, ఫ్లెక్సీలు, తదితర ఖర్చులకు గాను రెడ్డి చికెన్ సెంటర్ రమణారెడ్డి, చల్లా నరసింహారెడ్డి, డాక్టర్ వెంకట శివదినేష్, డాక్టర్ విష్ణు వర్ధన్‌రెడ్డి, ఎల్ఎస్పీ చైర్మన్ ఈగ రమణారెడ్డి, డాక్టర్ క్రాంతికుమార్, డాక్టర్ నాగేంద్ర ప్రసాద్, యాదవ కులారి, నేలటూరి సుబ్బారెడ్డి, నరసింహా, బీజేపీ ఉపాధ్యక్షులు తిప్పలూరి రామసుబ్బారెడ్డి, వార్డన్ మదుసూధన్‌రెడ్డి, వేముల సుబ్బరాజ, పెద్దిరెడ్డి చెన్నక్రిష్ణారెడ్డిల సహకరించిన వారికి వార్త యాజమాన్యం, సిబ్బంది శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్త సర్క్యులేషన్ మేనేజర్ వెంకటేశ్వర్లు, అడ్వటైజర్ మేనేజర్ ప్రసాద్, బద్వేలు నియోజకవర్గ ఇన్‌చార్జి భూమిరెడ్డి వెంకటేష్, అర్బన్ రిపోర్టర్ వల్లకొండు వెంకటరమణ, రూరల్ రిపోర్టర్ విజయ్, గోపవరం రిపోర్టర్ రామయ్య, సిద్దవటం రిపోర్టర్ నాగరాజ, బి.మఠం రిపోర్టర్ దస్తగిరి, పోరుమామిళ్ల రిపోర్టర్ కేశవరెడ్డి , టెక్నికల్ ఇన్‌చార్జి ప్రసాద్, తదితర వార్త సిబ్బంది పాల్గొన్నారు.

## పురిటి బిడ్డను పారేసి వెళ్లిన కసాయి తల్లి

**మదనపల్లెక్రైమ్, జనవరి 9 ప్రభాతవార్త.**

మదనపల్లె పట్టణం బాలాజీ నగర్ లో శుక్రవారం అమానుష ఘటన వెలుగు చూసింది. తీవ్ర కలకలం రేపుతున్న ఘటనపై పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. అప్పుడే పుట్టిన పురిటి బిడ్డ (ఆడ శిశువు) ను ఓ కసాయి తల్లి పారేసి, పేగు బంధాన్ని తెంచుకుని వెళ్లిపోయింది. బాహ్య ప్రపంచంలోకి వచ్చి రాకనే ఆ బిడ్డ తనకేంటి ఇంత ఖర్మ వచ్చిందని ఆపకుండా గుక్క పెట్టి ఏడుస్తుంటే స్థానికులు గుర్తించారు. వెంటనే టూ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. స్పందించిన కానిస్టేబుల్ మధుకర్ వెళ్లి పేగు కూడా ఊడని ఆ పసి కందును ఎత్తుకుని చుట్టు పక్కల విచారించారు. ఆ బిడ్డను వదిలి వెళ్లిన ఆ కసాయి తల్లి ఎవరన్నది తెలియ రాలేదు. ఉదయం 4:30 గంటల సమయంలో పురిటి బిడ్డను వదిలివెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. గజ గజ వణికిస్తున్న చలిలో ఆ బిడ్డ విలపిస్తుంటే చూడలేక స్థానికంగా ఉన్న ఓ మహిళ మనసు చలించింది. కానిస్టేబుల్ ను అడిగి ఐసిడిఎస్ అధికారులు వచ్చే వరకు ఆ బిడ్డను తన వద్దనే ఉంచు కుంటానని అక్కున చేర్చుకుంది. రెండో పట్టణ పోలీసులు ఐసిడిఎస్ అధికారిణి నాగవేణికి సమాచారం అందించడంతో అంగన్వాడీ కార్యకర్త అక్కడికి వెళ్లి బిడ్డను స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించింది. సూపర్వైజర్ కళావతి, శిశుగృహ మేనేజర్ సుప్రియ ఆస్పత్రికి చేరుకున్నారు. పరీక్షించిన వైద్యులు బిడ్డ క్షేమంగా ఉన్నట్లు తెలియజేయడంతో ఉన్నతాధికారుల సూచనల మేరకు పురిటిబిడ్డ ను చిత్తూరు లోని శిశుగృహ కు తరలించారు. బిడ్డ ను కని పారేసిన తల్లికి కోసం పోలీసులు విచారణ చేస్తున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

బాధితురాలుతో మాట్లాడుతున్న జగన్మోహన్ రాజు

**రాజంపేట, జనవరి 9, ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రజా సమస్యలు సత్వరం పరిష్కరించేందుకే పార్టీ పరంగా ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయం జగన్ మోహన్ రాజు ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను చమర్తి స్వీకరించారు. ఆలూరు మహిళలు తమ సమస్యలు పరిష్కరించాలని ఆయనకు వినతి పత్రాలు అందజేశారు. కొన్ని సమస్యలు పరిష్కరించేందుకు తక్షణం సమయం అధికారులతో జగన్మోహన్ రాజు ఫోన్ చేసి మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి సమయం కావలసినప్పుడు ఆ విషయాన్ని బాధితులకు తెలియ చేయాల్సిన అవసరం కూడా అధికారులపై ఉందని పేర్కొన్నారు. అంతేకానీ బాధితులను కార్యాలయం చుట్టూ తిప్పుకోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల గ్రామీణ అధ్యక్షుడు మేడికొండ రవి కుమార్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య, మండల పార్టీ నాయకుడు నాగముని రెడ్డి,రాంనగర్ నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

## పిఎండిడికెవై పథకం ద్వారా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి లక్ష్యం

**పీలేరు జనవరి 9 ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని కేంద్ర ప్రభుత్వ హోం శాఖ సంయుక్త కార్యదర్శి, అన్నమయ్య జిల్లా నోడల్ అధికారి బాలమురుగన్ తెలిపారు. శుక్రవారం పీలేరు మండలంలోని గూడరేవుపల్లె పంచాయతీ, పుట్టావాండ్లపల్లె గ్రామ పరిధిలోని పలు వ్యవసాయ క్షేత్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా నోడల్ అధికారి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికాభివృద్ధికి వ్యవసాయ ఉత్పత్తుల అభివృద్ధి, పంటల కు గిట్టుబాటు ధరలు, రైతుల ఆదాయం స్థిరీకరణకు దోహదపడతాయన్నది కేంద్ర ప్రభుత్వ అభిమతమని చెప్పారు. అందుకు ప్రతిగా పంటల అధిక ఉత్పత్తి పండించిన పంటలకు నిలువ చేసుకోవడానికి గోదాములు, కోల్డ్ స్టోరేజీల ఏర్పాటు, వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా నష్టాలను నియంత్రించుకోవడంతోపాటు రైతులు పండించే పంటలకు తగిన గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అన్నమయ్య జిల్లాలో ప్రస్తుతమున్న ఎఫ్.బి.ఓల కన్నా మరిన్ని ఎక్కువగా ఎఫ్.బి.ఓ లను ఏర్పాటు చేస్తామని అన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికి, జిల్లాలోని వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖల స్థితిగతులను క్షుణ్ణంగా వివరించారు. జిల్లాలోని మామిడి, టమాటో పంటల విస్తీర్ణం, వాటి విత్తనాల సేకరణ, ధరలు, లాభనష్టాలు, అనుబంధ పరిశ్రమల గురించి ఆయన

రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ బృందం

కలెక్టర్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. జిల్లాలోని పాడి పరిశ్రమ, పాల దిగుబడి, పాలు సేకరిస్తున్న డైరీల వివరాలు కూడా అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని కౌలు రైతులకు పంట రుణాలు, కేంద్ర ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పుట్టావాండ్ల పల్లె రైతులు సురేంద్ర, కృష్ణయ్య నాయుడు వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివ నారాయణ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గుణశేఖర్ పిళ్ళై, జిల్లా ఉద్యాన శాఖ అధికారిణి సుభాషిణి, ఏపిఎంఐపీ పిడి లక్ష్మీ ప్రసన్న, పీలేరు తహశీల్దారు శివకుమార్, ఏడిఏ వైవి రమణ రావు, ఏవోలు రమాదేవి, కరుణాకర్‌రెడ్డి, హార్టికల్చర్ ఏవో సుకుమార్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పురం రామమూర్తి, రైతులు రమణారెడ్డి, సిద్దయ్య, ఈశ్వర మహేంద్ర, మల్లికార్జున రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

**ఏసీబీ వలలో వీఆర్వో శ్రీనివాసులు:**

**ఒంటిమిట్ట జనవరి 09. (ప్రభాతవార్త )**

అందిన ఫిర్యాదు మేరకు మండల కేంద్రమైన ఒంటిమిట్ట తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఆకస్మికంగా ఏ.సీ.బీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ఒంటిమిట్ట మండలం కోనరాజుపల్లె వీఆర్వోగా పని చేస్తున్న శ్రీనివాసులు రైతు రాజా రెడ్డి నుంచి 15000 లంచం తీసుకుంటూ దొరికిపోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీబీ డి.ఎస్.పి సీతారామరావు పత్రికా సమావేశంలో మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలం కొనరాజు పల్లి గ్రామానికి చెందిన రాజారెడ్డి అనే రైతుకు 1:79 ఎకరాలు అదేవిధంగా తన తమ్ముడు రమణారెడ్డికి 3.51 ఎకరాలు పొలం కలదని ఆ పొలానికి బోర్ వెల్స్ కు కరెంటు సరఫరా నిమిత్తం 19.12.2025 సంవత్సరంలో నో అబ్జెక్షన్ లెటర్ కొరకు ఎమ్మార్వోకు అప్లై చేయడం జరిగిందనీ అయితే ఎమ్మార్వో ఆర్ ఐ కి విఆర్వోకు ఎండార్స్ చేయడంతో వీఆర్వో శ్రీనివాసులు అప్లికేషన్, ఎన్ ఓ సి లెటర్ తయారు చేసేందుకు ఒక ఎన్ ఓ సి లెటర్ కు 9000, మరొక లెటర్ కు 9000 రెండు అప్లికేషన్లకు కలిపి 4000 చొప్పున మొత్తం 22000 డిమాండ్ చేయడం జరిగిందని తర్వాత రైతు రాజారెడ్డి 20 వేలకు సంప్రదింపులు చేశాడన్నాడు. రైతుకు లంచం ఇచ్చేందుకు మనసు ఒప్పుకోకపోవడంతో కడప ఏసీబీ కార్యాలయానికి వెళ్లి అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని స్పష్టం చేశాడు. రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వీఆర్వో పై కేసు నమోదు చేసి శుక్రవారం మధ్యాహ్నం 2:33 నిమిషాల సమయంలో తాసిల్దార్ కార్యాలయంలో దాడి చేశామని కార్యాలయం వెనుక భాగంలో రైతు రాజారెడ్డి వీఆర్వోకు మొదటి విడతగా 15వేల రూపాయలు లంచం ఇస్తున్నప్పుడు వీఆర్వో ను పట్టుకోవడం జరిగిందని స్పష్టం చేశాడు. దీనిపై దర్యాప్తు జరుగుతోందని అనంతరం వీఆర్వో ను కర్నూలు ఏసీబీ కోర్టుకు హాజరపరచడం జరుగుతుందన్నారు.

## గండికోట ఉత్సవాలకు తరలిరండి : కమిషనర్

**రాజంపేట,జనవరి 9 ప్రభాతవార్త**

ఈనెల 11, 12, 13 తేదీల్లో గండికోటలో నిర్వహిస్తున్న ఉత్సవాలకు ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని రాజంపేట మున్సిపల్ కమిషనర్ లక్ష్మీనారాయణ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా గండి కోట ఉత్సవాలు నిర్వహిస్తుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థులు మహిళలు ఉత్సవాలు చూసి తరించాలని కోరారు. గండికోట ఉత్సవాలు విజయవంతం చేయాలని కోరుతూ ఆయన ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీలో ప్రధాన ఉద్దేశం ప్రజలకు తెలియజేసేలా ప్రచారం చేయడమే నన్నారు. ర్యాలీలో వివిధ శాఖల సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం పాత బస్టాండ్ లో మానవహారం ఏర్పాటు చేశారు.

## రాయచోటి గాలివీడు రింగ్ రోడ్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### స్కూటర్ రైడర్ మృతి

**రాయచోటి టౌన్ జనవరి9 ప్రభాతవార్త**

రాయచోటి పట్టణంలోని గాలివీడు రింగ్ రోడ్డు, ఆంధ్ర స్పైస్ హోటల్ సమీపంలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కర్నూలు బస్సు ప్రమాదాన్ని తలపించే రీతిలో జరిగిన ఈ ఘటనలో స్కూటర్‌పై ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాద సమయంలో స్కూటర్‌లో ఉన్న పెట్రోల్ చిందరబడడంతో అగ్నిప్రమాదం కూడా చోటుచేసుకున్నట్లు సమాచారం. దీంతో ఘటన స్థలంలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది.

## పులివెందులలో రాజకీయ రగడ

**పులివెందుల , జనవరి 9 , ప్రభాత వార్త :**

పులివెందులలో రాజకీయ రగడలతో ఆరోపణలు ప్రత్యారోపణలతో వాతావరణం వేడెక్కుతుంది, మీడియా సమావేశాలు వేదికగా ఒకరి మీద ఒకరు వ్యక్తిగత ఆరోపణలు చేసుకుంటూ పోతూ ఉన్నారు. అభివృద్ధి మరచి ఆరోపణల రాజకీయాలు తగదంటున్న ప్రజానీకం. సుంకులమ్మ గుడి వద్ద నెలకొని ఉన్న టెన్షన్ వాతావరణాన్ని పోలీసులు తెరదించారు. వివరాల్లోకెళ్తే గత పది రోజుల నుంచి పులివెందులలో వైసీపీ టిడిపి నాయకుల మీడియా సమావేశాలు రాజకీయ వేడిని పుట్టించాయి. వీరి మీడియా సమావేశాల తర్వాత వైసిపి నుంచి ప్రధాన మున్సిపల్ చైర్మన్ వరప్ర సాద్,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప, టిడిపి నుంచి రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ భాష, నల్లారి భాస్కర్ రెడ్డి, పుష్ప నాథ్ రెడ్డి ద్వితీయ శ్రేణి నాయకులు ప్రతిరోజు పోటా పోటీగా మీడియా సమావేశాలు నిర్వహించి వ్యక్తిగత విషయాలతో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ వచ్చారు. సవాళ్లు చేసుకోవడంతో పాటు సుంకులమ్మ దేవాలయంలో ప్రమాణాలు చేసుకోవడానికి సిద్ధపడడంతో శుక్రవారం దేవస్థానం వద్ద టెన్షన్ వాతావరణం నెలకొంది. ముందుగా టిడిపి నాయకులు దేవాలయానికి చేరుకున్నారు. పోలీసుల జోక్యముతో టిడిపి నాయకులు అమ్మవారి దర్శనం చేసుకుని వెళ్లిపోయిన తర్వాత మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ దేవస్థానానికి వచ్చి నా మీద పెట్టిన కేసు విషయంలో నేను , నా బంధువులు ఎవరు కూడా టిడిపి వాళ్ళని అడగలేదని ప్రమాణం చేశారు. తర్వాత టిడిపి నాయకులు దేవస్థానం దగ్గరికి వచ్చి మీడియా సమావేశం నిర్వహించాలని ప్రయత్నించారు పట్టణ సీఐ సీతారాంరెడ్డి, ట్రాఫిక్

## 4వ విడత రీ సర్వేను తనిఖీ

సిద్ధవటం జనవరి 9 ప్రభాతవార్త

మండలంలోని నేకనాపురం గ్రామంలో జరుగుతున్న 4వ విడత రీ సర్వే ను సర్వేశాఖ ఎడిఎ శాంతరాజ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎడిఎ శాంతరాజ్ మాట్లాడుతూ మండలంలోని లింగంపల్లి, మూలపల్లి, నేకనాపురం గ్రామాలలో 4257.33 ఎకరాల భూమిలో రీ సర్వే జరుగుతుందన్నారు. రైతులు తమ భూములకు సంబందించిన పత్రాలను సర్వేయర్లకు చూపించినట్లయితే ఆయా భూములకు హద్దులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ బాలజీ మండల సర్వేయర్ సోమశేఖర్, విఆర్ఓ రేణుక, గ్రామ సర్వేయర్ రవితేజ, ఉదయ్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో సిమెంట్ రోడ్లు

సిద్ధవటం, జనవరి9, ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాలు అభివృద్ధి వైపు పరుగులు పెడుతున్నాయని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య అన్నారు మండలంలోని ఆకురోపల్లి, పాలకొండ్రాయిని పల్లి గ్రామంలో శుక్రవారం సీసీ రోడ్ల నూతన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారధ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, జగన్మోహన్రాజు, జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ, ఎమ్మెల్సీ సి రామచంద్రయ్య గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి కొరకై అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రతినిధి బాల ఓబయ్య, గ్రామస్తులు, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## కూటమి హయాంలో అభివృద్ధి పనులు

రాజంపేట, జనవరి 9 ప్రభాతవార్త

రాజంపేట మండలంలో ఐదేళ్ల వైకాపాలనలో 25 గ్రామపంచాయతీలలో కేవలం 50 లక్షల రూపాయలతో మాత్రమే అభివృద్ధి పనులు జరిగాయని, అదే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒకటిన్నర అవసరం లోనే ఆరు కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని రాజంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బనరసయ్య నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం రాజంపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో గన్నే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అగ్రికల్చర్, హార్టికల్చర్, గోకులాలకు సంబంధించి అభివృద్ధి శూన్యం అన్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో రాజంపేట గ్రామాలలో సుమారు 100 గోకులాలు మంజూరు చేయడం జరిగిందనన్నారు. తాగునీటి పరిష్కారానికి నోచుకోని గత ప్రభుత్వం, తాగునీటి సమస్య ఉన్న గ్రామాల్లో బోర్లు వేసి పంప్ సెట్లు బిగించడం జరిగిందని, గత ప్రభుత్వంలో వ్యవసాయ రైతులకు డ్రిప్పు మంజూరుకూడా చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వరప్రసాద్, సింగల్ విండో ప్రెసిడెంట్ ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు, గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య,గృహ నిర్మాణ శాఖ,వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ,ఇందిరాక్రాంతిపథకము,మహాత్మాగాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకము,విద్యుత్ శాఖ, రెవెన్యూ, ప్రజా పంపిణీ వ్యవస్థ ,పౌర సరఫరాల, పశు వైద్య శాఖ,శ్రీ శిశు సంక్షేమశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ముందస్తు సంక్రాంతి సంబరాలు

పీలేరు జనవరి 8 ప్రభాతవార్త:

స్థానిక పట్టణంలో సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేసే వి.ఎస్.ఎన్ విద్యా సంస్థలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటేలా ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. మొదటగా వి.ఎస్.ఎన్ విద్యాసంస్థల అధినేత్రి వి.మాధవి విద్యార్థిని, విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాల గురించి భోగి,సంక్రాంతి మరియు కనుమ పండుగల ఆవశ్యకత, గొప్పతనాన్ని గురించి వివరించారు. తదుపరి విద్యార్థులకు మన సంస్కృతిని ప్రతిబింబించేలా ఆటలు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాములు అందురు విద్యార్థులలో ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని నింపి కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు.

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ప్రొద్దుటూరు జనవరి 9 ప్రభాతవార్త

ఆల్ ఇండియా పోస్టల్ అండ్ ఆర్ఎంఎస్ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని స్థానిక హెడ్ పోస్ట్ ఆఫీస్ ఎదురుగా అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పార్లమెంటు లో ఇటీవల ఆమోదించిన వ్యాలిడేషన్ పెన్షన్ చట్టమును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు అలాగే కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గెజిట్ నోటిఫికేషన్ లో అన్ఫండెడ్ కాస్ట్ ఆఫ్ నాన్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ అనే క్లాసును వెంటనే తొలగించాలని ఎనిమిదవ వేతన సంఘం సిఫార్సులు అన్నింటిని డిసెంబర్ 25వ తేదీకి ముందు రిటైర్ అయిన పెన్షన్లు అందరికీ జనవరి 26 నుండి అమలు చేయాలని 50 శాతం డి ఎ డి ఆర్ ని వెంటనే మూలవేత్తనం పెన్షన్లు ఏడవ వేతన సంఘం చేసిన సిఫార్సు ప్రకారం కలపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కే రామసుబ్బారెడ్డి కోశాధికారి సుందరం కార్యదర్శి లక్ష్మిరెడ్డి సహాయ కార్యదర్శి ఆలూరు శరత్బాబు ఉపాధ్యక్షులు అమరంతాయని కార్యవర్గ సభ్యులు అల్లం పుల్లయ్య సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్యా ప్రయత్నం

రామసముద్రం జనవరి 9 ప్రభాతవార్త

రామసముద్రం మండలం అర్.నడింపల్లి పంచాయతి ఎగువ బొంపల్లె గ్రామానికి చెందిన ఏం. నవీన్ 21 శుక్రవారం సాయంత్రం ఇంటిలో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డగా అక స్మారక స్థితికి చేరుకున్నాడు.పొలం పనులకు వెళ్లి ఇంటికి చేరుకున్న కుటుంబ సభ్యులు ఇది గమనించిన కుటుంబ సభ్యులు నవీన్ ను వెంటనే 108 వాహనంలో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆత్మహత్యా యత్నానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## 17 మందికి గర్భిణీలకు పరీక్షలు

కలసపాడు, జనవరి 9 ప్రభాతవార్త:

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి మాతృత్వ సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో 17 మందికి హిమోగ్లోబిన్, బిపి, షుగర్, హెచ్ఐవి, యూరిన్ టెస్ట్, అల్బా సౌండ్ స్కానింగ్ తదితర పరీక్షలు చేసి మందులు అందజేసి, మంచి పోషకాహారం తీసుకుంటే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్య క్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి వెంకట సుబ్బమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ స్వాతి, ఈ ఎం ఎల్ హెచ్ పి శ్రీవాణి, ఏఎన్ఎం జ్యోతి ఆశ లు పాల్గొన్నారు.

## మండల అధ్యక్షులుగా రాజన్న

నిమ్మనపల్లె, జనవరి 9 ప్రభాతవార్త :

టిడిపి మండల అధ్యక్షులుగా బి.రాజన్నను ఎంపిక చేసినట్లు రాష్ట్ర టిడిపి పార్టీ కార్యాలయం నుంచి శుక్రవారం ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పార్టీ ఎంతో నమక్మంత ఈ పదవి ఇచ్చినందుకు ఎమ్మెల్యే షాజహాన్బాషాకు, నియోజకవర్గంలోని టిడిపి నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. మండల వాసులకు ఎల్లవేలలా అందుబాటుల ఉండి ప్రజాసేవ చేస్తానన్నారు. కాగా గతంలో ఒక పర్యాయం పార్టీ తరపున మండల అధ్యక్షునిగా పనిచేశారు.

## చల్లా రాజన్న ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

ప్రొద్దుటూరు జనవరి 9 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణ టిడిపి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ పట్టణంలోని పప్పుల బజార్లో జరిగిన నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నప్రసాద సేవ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా తనను నాయీ బ్రాహ్మణులు త్యాగరాజ స్వామి ఉత్సవాలకు ఆహ్వానించడం, అన్న ప్రసాద సేవ చేసే అవకాశం కల్పించడం ఆనందకరమన్నారు. త్యాగరాజ స్వామి వారు ఆంధ్రప్రదేశ్ లో జన్మించడం గర్వకారణమన్నారు. తిరుమలలో అన్నమయ్య కీర్తనలతో సమానంగా త్యాగరాజ కీర్తనలు ప్రసారం చేస్తారని వివరించారు. ప్రతి ఒక్క హిందువు త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, బంగి శివ, తదితరులు పాల్గొన్నారు.

## 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

ములకలచెరువు జనవర్ 9 ప్రభాతవార్త

జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యా శాఖ అధికారి సుబ్రహ్మణ్యం సూచించారు. శుక్రవారం మండలంలోని ములకలచెరువు జడ్పీ హైస్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 100 రోజుల ప్రణాళిక అమలును పరిశీలించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ సంక్రాంతి సెలవులలో కూడా రోజు వారి ప్రణాళిక ప్రకారం ఆయా సబ్జక్ట్స్ ను చదవాలని, రాబోవు పబ్లిక్ పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. రైసింగ్ స్టార్స్ పై ప్రతేక శ్రద్ధ పెట్టాలని టీచర్స్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు వెంకటరమణ, శంకరయ్య, ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, కోఆర్డినేటర్ జనార్దన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టిట్కో గృహాలు వద్ద సంక్రాంతి సంబరాలు

పుంగనూరు జనవరి 9 ప్రభాతవార్త

పురపాలక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం టిట్కో గృహాలు వద్ద ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించుకున్నారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సముదాయాల వద్ద మహిళలకు ముగ్గుల పోటీలు ఆటల పోటీలు నిర్వహించారు. మహిళల రంగవల్లులతో చిన్నారుల సంబరాల తో ఆటల పాటలతో సంక్రాంతి ముందుగానే వచ్చిందా అనిపించేలా సందడి చేశారు. మేనేజర్ రెడ్డీశ్వరి , హరి నాథ్, టిట్కో అధికారి రవీన్ కుమార్, మెప్మా సిబ్బంది హాజరయ్యారు.

## నిమ్మనపల్లె వీధుల్లో మట్టి తొలగింపు

నిమ్మనపల్లె, జనవరి 9 ప్రభాతవార్త :

మట్టిని తొలగిస్తున్న దృశ్యం

స్థానిక బస్టాండులో దుకాణదారులు స్వచ్ఛందంగా ఆక్రమణలు చేసుకొన్న మట్టిని ఎంపిడిఓ పక్రుద్దిన్ జేసిబిల ద్వారా గురు, శుక్రవార్లాల్లో తొలగించారు. స్వచ్ఛ సంక్రాంతి నేపథ్యంలో బస్టాండులోని దుకాణాల ముందు వ్యాపారులు తోలిన మట్టిని జెసిబి సాయంతో తొలగించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా కొందరు వ్యాపారాలను కొనసాగిస్తుండడంత పాదచారాలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వాహనాల పార్కింగ్కు స్థలం లేకుండా పోతోందన్నారు. పలుసార్లు తెలిపిన దుకాణదారులు వినకపోవడంతో మట్టిని తొలగించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ రమేష్ పాల్గొన్నారు.

## 11న ధన్యవాద్ బైక్ర్యాలీని విజయంతం చేయండి

మదనపల్లె, జనవరి 9 ప్రభాతవార్త :

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఈనెల 11న ఆదివారం ధన్యవాద్ బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైపోర్స్ మహేష్ తెలిపారు. అన్నమయ్య మదనపల్లె జిల్లా ఆకాంక్షను నిజం చేసినందుకు డిప్యూటి సిఎం పవన్కళ్యాన్కు ధన్యవాదాలు తెలుపుతూ దన్యవాద్ బైక్ర్యాలీని నిర్వహిస్తున్నట్లు శుక్రవారం తెలిపారు. ఈ ర్యాలీ ఆదివారం ఉదయం 11 గంటలకు అన్నమయ్య మదనపల్లె జిల్లా జనసేన పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభం అవుతుందని ఈ దన్యవాదాలు బైక్ర్యాలీకి సంబంధించిన పోస్టర్లను జనసేన పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. కావున ప్రతి జనసేన కార్యకర్తలు, వీరమహిళలు, ఈ బైక్ర్యాలీని విజయవంతం చేయాలని కరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు సందీప్రెడ్డి, చిరంజీవి, రమణ, వీరమహిళ నాయకురాలు శోభ, భారతి తదితరులు పాల్గొన్నారు.

## కాశీరావుపేటలో రెవెన్యూ గ్రామసభలు

మదనపల్లె, జనవరి 9 ప్రభాతవార్త :

గ్రామసభలు నిర్వహిస్తున్న దృశ్యం

మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా మదనపల్లె రూరల్ మండలం కాశీరావుపేటలో శుక్రవారం రెవెన్యూ గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామసభల్లో బిజెపి కిసాన్మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఓనూరి కిరన్కుమార్ పాల్గొన్నారు. రెవెన్యూ అధికారులతోపాటు సర్పంచ్ మహేష్బాబు, కూటమి నాయకులు సహదేవ, ద్వారక, ప్రసాద్లు పాల్గొని ప్రసంగించారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చిత్రంతో ముద్రించిన పాసుబుక్కుల స్థానంలో రాజముద్రను కలిగిన పాసుబుక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కిరణ్కుమార్ మాట్లాడుతూ పిఎం నరేంద్రమోడీ గ్రామీణ ప్రాంత ప్రజల భూముల హక్కులను డిజిటల్ సర్వే చేసి అత్యాధునికమైన టెక్నాలజీ ఉపయోగించి డ్రోన్లచే సరిహద్దులను గుర్తించి రికార్డులు లేని వాటికి రికార్డుల్లోకి నింపి పాసుపుస్తకలు ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ బాలసుబ్రమణ్యం, విఆర్ఓ రేవతి, నాగరాజు, సర్వేయర్ శ్రీనివాసులు, కాశీరావుపేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మర్రికుంటపల్లెలో వీధిలైట్లు ఏర్పాటు

కలికిరి, జనవరి 9, ప్రభాతవార్త:

మండలంలోని మర్రికుంటపల్లె గ్రామ పంచాయతీలోని అన్ని గ్రామాల్లో ఎల్ఈడీ వీధిలైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, పంచాయతీ కార్యదర్శి గంగాదేవీలు తెలిపారు. సంక్రాంతి పండగ సందర్భంగా గ్రామాల్లో మరమ్మతులకు గురైన చోట కొత్త వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ను ఆదేశించడం జరిగింది. దీంతో స్థానిక సర్పంచ్ పంచాయతీ కార్యదర్శులు ఎల్ఈడీ కొత్త లైట్లు తెప్పించి గ్రామాల్లో పర్యటిస్తూ వీధిలైట్లు ఏర్పాటు చేస్తున్నారు.

## ముందస్తు సంక్రాంతి మరియు భోగి సంబరాలు

కలికిరి, జనవరి 9, ప్రభాతవార్త:

కలికిరి సిద్ధా హైస్కూల్లో శుక్రవారం ముందస్తు భోగి మరియు సంక్రాంతి సంబరాలను జరుపుకున్నారు. కరస్పాండెంట్ ఆర్.సుధానందరెడ్డి ఆధ్వర్యంలో గో పూజ, పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

## కీటకాల ద్వారా వచ్చే వ్యాధులను అరికడదాం

దువ్వూరు, జనవరి 09, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కృష్ణంపల్లె, కానగూడూరు గ్రామాల్లో కీటకాల ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలను గురించి శుక్రవారం ఆరోగ్య సహాయ అధికారి జనార్ధన్ రావు వివరించారు. ఈ రెండు గ్రామాల్లో ఆయన వైద్య సిబ్బందితో పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటి జ్వరాలు, లార్వా సర్వే నిర్వహించారు. లార్వా ప్రదేశాలను గుర్తించి అక్కడ మందులు పిచికారి చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దోమలు వృద్ధి చెందకుండా వారానికి ఒకసారి ఇంటిలో నీరు నిల్వ ఉన్న కుండలు, ట్యాంకులను శుభ్రం చేయాలన్నారు. అలా చేయడంవల్ల గుడ్డు లార్వాదశలోనే అంత మొందుతుందన్నారు. దోమలు అభివృద్ధి చెందకుండా అంటు వ్యాధులు రావన్నారు. అలాగే కీటకాల ద్వారా వ్యాపించే జ్వరాన్ని గురించి వివరించారు. చెత్త నిల్వలు, పొదలు వంటి వాటిని తొలగించుకోవాలని తెలిపారు.

## ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

పులివెందుల, జనవరి 9, ప్రభాతవార్త :

పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం కళాశాల వార్షికోత్సవ వేడుకలు మరియు జూనియర్ విద్యార్థులచే సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసులు అధ్యక్షత కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్పీ బి. మురళి నాయక్ మాట్లాడుతూ లక్ష్యంలేని విద్య వ్యర్థమని, విలువలతో కూడిన విద్య ద్వారానే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చన్నారు. విద్యార్థులు శ్రమ, క్రమశిక్షణతో చదువును అభ్యసించి మంచి భవిష్యత్తును. నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. నృత్యాలు, గీతాలు, నాటికలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ లెక్చరర్లు శ్రీమతి అనిత, నాగేంద్రమ్మ, షీలారోజా అండ్, రాముచంద్రారెడ్డి, రామయ్య, దస్తగిరి, సుధాకర్ రెడ్డిలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ముగ్గుల పోటీలకు బహుమతులు..

కడప కార్పొరేషన్ జనవరి 9 ప్రభాతవార్త:

శిల్పారామంలో 11వ తేదీ ఆదివారం మిస్సా మూవీస్ వారి ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు నిర్వహిస్తున్నట్లు శిల్పారామం పరిపాలనాధికారి ఎస్ కృష్ణ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం విలేకరిత ఆయన మాట్లాడుతూ ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి పొడార్ ఇంటర్నేషనల్ స్కూల్ వారిచే ప్రథమ బహుమతి రూ. 10000లు, ద్వితీయ బహుమతి రూ.5000 లు, తృతీయ బహుమతులు ప్రధానం చేస్తామన్నారు. అలాగే మలబార్ గోల్డ్ వారిచే 10 కన్సోలేషన్ ప్రైజులు, కాంటినెంటల్ కాఫీ వారిచే 20 కన్సొలేన్స్ ప్రైజులు ఇవ్వబడును ఇస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం మిస్సా వారి ఆధ్వర్యంలో సాంస్కృత కార్యక్రమాలు జరుగుతాయని శిల్పారామం పరిపాల అధికారి ఎస్ కృష్ణ ప్రసాద్ చెప్పారు.

## ముందస్తు సంక్రాంతి వేడుకలు

దువ్వూరు, జనవరి 09, ప్రభాతవార్త:

స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి వేడుకలను అలాగే స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్రాంతి యొక్క విశిష్టత, సాంస్కృతిక కార్యక్రమాలను, భోగి మంటలు, పాలపొంగు వాటిని గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా భోగి మంటలు వేసి సంక్రాంతి విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలగంగాధర్, సంజీవరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 100శాతం ఉత్తీర్ణత సాధించాలి

దువ్వూరు, జనవరి 09, ప్రభాతవార్త:

కస్తూరిబా బాలికల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలు 100శాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంపీడీవో సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన కస్తూరిబా పాఠశాలను పరిశీలించి అక్కడ విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, భోజనం వంటి వాటిని పరిశీలించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ బాలికల విద్య కొరకు కేంద్ర ప్రభుత్వం కస్తూరిబా పాఠశాలలను స్థాపించిందని వాటి ద్వారా మెరుగైన విద్య అందుతుందన్నారు. ఈ ఏడాది మర్చిలో జరిగే 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థినిలు అందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మల్లేశ్వరి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త అంబులెన్సు ఏర్పాటు

యర్రగుంట్ల జనవరి 9, ప్రభాతవార్త :

RTPP ఆధ్వర్యంలోని ప్రాజెక్ట్ ఆసుపత్రులు మరియు థర్మల్ పవర్ ప్లాంట్లలో పనిచేస్తున్న ఉద్యోగుల ఆరోగ్య భద్రతను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ద్వారా కొత్త బొలెరో, టాటా మ్యాజిక్ అంబులెన్సులు ప్రారంభించబడినట్లు దిని తెలిపారు. కొత్త అంబులెన్సులను ఏపీ జెన్కో ప్రాజెక్ట్ ఆసుపత్రులు మరియు థర్మల్ పవర్ ప్లాంట్ల లో మోహరించడం ద్వారా, ఉద్యోగులకు అత్యవసర వైద్య సేవలు తక్షణమే అందించేందుకు అవకాశం కలుగుతుంది. ఆధునిక వైద్య సదుపాయాలతో అమర్చిన ఈ అంబులెన్సులు, ప్రమాదాలు లేదా అనారోగ్య పరిస్థితుల సమయంలో వేగంగా స్పందించి ప్రాణాలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

## అక్రమ కేసులు ద్వారా ఉద్యమాలను ఆపలేరు

పీలేరు జనవరి 9 ప్రభాతవార్త:

అక్రమ కేసుల ద్వారా ఉద్యమాలను అణచివేయలేరని వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి సుంకర చక్రధర్, జిల్లా అధ్యక్షుడు కిషోర్, ఎన్ఎస్ఈయూఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మద్దెల అమృతే తేజ, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్. వెంకటేష్ అన్నారు. శుక్రవారం యువజన, విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్. పీడీఎస్తూ, నిరుద్యోగ జేఏసీ) ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి, యువజన సంఘాల నాయకులపై అక్రమంగా కేసులు నమోదు చేయడం. జైళ్లకు పంపడం, రౌడీషీట్లు ఓపెన్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. తక్షణమే విద్యార్థి. యువజన నాయకులపై రౌడీషీట్లను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి, యువజన సంఘాల నాయకులు షాకీర్, పి. ద్వారకనాథరెడ్డి,, మునీర్, నరేష్, అబీద్, రియాజ్, షబ్బీర్, శశి, బాలాజి, తదితరులు పాల్గొన్నారు.

## పొడి చెత్త ఇవ్వండి సామాగ్రి తీసుకోండి

యర్రగుంట్ల జనవరి 9, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛ రథం వాహనాల ద్వారా పొడి చెత్త వ్యర్థాలను సేకరించడంతో పారిశుద్ధం మెరుగుపడుతుందని ఎం పీ డీ వో. సి వెంకట రమణయ్య అన్నారు శుక్రవారం యర్రగుంట్ల మండల పరిధిలో గల చిలంకూరు నాలుగు రోడ్ల కూడలి నందు స్వచ్ఛరథం గురించి ప్రజలకు వివరించారు మీ ఇంటి వద్దకు స్వచ్ఛ రథం వాహనం వచ్చినప్పుడు పొడి చెత్తను ఇవ్వడం ద్వారా వారు ఇంటికి ఉపయోగపడే సామాగ్రిని ఇస్తారని పేర్కొన్నారు అందువల్ల చిలంకూరు గ్రామం చెత్త రహిత ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు ఈ కార్యక్రమంలో చిలంకూర్ ఎంపీటీసీ నవీన్ తో పాటు డిపిఆర్సి దేవేంద్రనాథ్, పంచాయితీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం

బ్రహ్మం గారి మఠం జనవరి 09 ప్రభాతవార్త

భూత భవిష్యత్ వర్తమాన కాలజ్ఞానాన్ని రచించిన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం నుండి ప్రతి నెల 9వ తేదీన మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే గర్భవతులకు బాలింతలకు వైద్య పరీక్షలకు వచ్చే వారి ఆకలి కడుపుతో ఇంటికి వెళ్లకూడదని దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ ఆదేశాల మేరకు పౌష్టికాహారం (భోజన సదుపాయం)అందజేస్తున్నట్లు మేనేజర్ ఈశ్వరయ్య చారి తెలిపారు, డిప్యూటీ డిఎంహెచ్ ఓ మల్లేష్ , డాక్టర్ సంపత్ కుమార్ వైద్యశాలకు వచ్చిన గర్భిణీ లకు బాలింతలకు పౌష్టికాహారం వారు వడ్డించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎం హెచ్ఓ మాట్లాడుతూ గర్భిణీలకు బాలింతలకు బ్రహ్మంగారి ఆలయం నుండి పౌష్టికాహారం (భోజన సదుపాయం) ఏర్పాటు చేయడం మంచి సంతోష తగ్గ విషయమని మఠం యాజమాన్యానికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాక్షన

## ప్రయాణీకుల భద్రతే ప్రధాన లక్ష్యం

**జిల్లా రవాణాశాఖ అధికారి ప్రసాద్**

**మదనపల్లె, జనవరి 9 ప్రభాతవార్త :**

ప్రయాణీకుల భద్రతే ప్రధాన లక్ష్యమని జిల్లా రవాణాశాఖ అధికారి కె.ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ప్రైవేటు ట్రావెల్స్, కాంట్రాక్టు గ్యారేజ్ బస్సు యజమానులు, ఆపరేటర్లతో జిల్లా రవాణాశాఖ అధికారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణీకులతో ప్రైవేటు ట్రావెల్స్ వారు బాధ్యతాయుతంగా, మర్యాదపూర్వకంగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాల్సి ఉందన్నారు. ప్రయాణీకులకు అసౌకర్యాలు కల్పించకుండా చూడాలన్నారు. వాహనాలు నడపడంలో అతివేగం, అజాగ్రత్తగా డ్రైవింగ్, రాస్ డ్రైవింగ్‌ను పూర్తిగా నిషేదించినట్లు తెలిపారు. రహదారి భద్రతా నిబంధనలను కఠినంగా అమలు చేయడంతో పాటు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి బస్సులో అనుభవజ్ఞులైన డ్రైవర్లను మాత్రమే నియమించాల్సిందిగా సూచించారు. దూర ప్రాంతాలకు వెళ్ళే బస్సులకు ఇద్దరు డ్రైవర్లు ఉండాలని తెలిపారు. ప్రతి బస్సులో సేఫ్టీ పరికరాలు అమర్చుకోవాలన్నారు. ప్రయాణీకుల నుంచి అధికంగా చార్జీలు వసూలు చేస్తే చర్యలు తప్పవన్నారు. ఏపీఎస్ ఆర్టీసి చార్జీలతో పోల్చి నిర్ణయించిన చార్జీలు మాత్రమే వసూలు చేయాలన్నారు. ఎక్కువ శాతం వసూలు చేస్తే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రతి వాహనానికి పన్నులు, ఫిటినెస్ సర్టిఫికెట్లు, ఇన్సూరెన్స్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించుకోవాలన్నారు. ప్రభుత్వ ఆదేశాలలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు

**మదనపల్లె, జనవరి 9 ప్రభాతవార్త :**

సంబరాలు నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని విజయభారతి ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాల్లో భాగంగా శుక్రవారం ఘనంగా సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. స్కూల్‌ముందు వీధిలో విద్యార్థులు రంగు రంగుల ముగ్గులు వేశారు. స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి సంక్రాంతి సంబరాలు జరిపారు. గంగిరెద్దు, హరిదాసు వేషదారణతో పూజలు చేసి సాంప్రదాయాన్ని చాటుకొన్నారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు, ప్రిన్సిపాల్ బహుమతులు ప్రధానంచేశారు. సంక్రాంతి సంబరాల్లో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫాతిమా జయంతి

**మదనపల్లె, జనవరి 9 ప్రభాతవార్త :**



నివాళులర్పిస్తున్న దృశ్యం

పట్టణ సమీపంలోని దేవతానగర్‌లో ఉన్న చైతన్య స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ముత్తూ ఆంగ్ల మాధ్యమ పాఠశాల నందు షేక్ ఫాతిమా బేగం 195వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రటరీ కవితారాణి, డైరెక్టర్ డాక్టర్ జివి.సుబ్రమణ్యంలు మాట్లాడుతూ బాల్యవివాహాలు, సతీసహగమణంపై తిరుగుబాటు చేసిన ఆధునిక పు వీరనారీమణుల్లో ఫాతిమాబేగం ఒకరు అన్నారు. మహిళల హక్కుల కోసం ఆమె ఎనలేని కృషి చేశారన్నారు. విద్యాభివృద్ధికి ఆమె చేసిన కృషిని గుర్తించి పాఠ్యాంశాలలో ఆమె చరిత్రను చేర్చడం జరిగిందన్నారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## విద్యాశాఖామంత్రిని అధ్యక్ష, కార్యదర్శులు

**మదనపల్లె, జనవరి 9 ప్రభాతవార్త :**

మంత్రిని కలిసిన అధ్యక్ష, కార్యదర్శులు

రాష్ట్ర ఐటి, విద్యాశాఖామంత్రి నారాలోకేష్‌ను రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్, పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పఠాన్‌ఖాదర్‌ఖాన్ కలిశారు. శుక్రవారం వీరు అమరావతిలో నారా లోకేష్‌ను కలసి పలు విషయాలను విన్నవించారు. మదనపల్లె జిల్లా కేంద్రం కావడంతో జిల్లా అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై మంత్రికి వారు విన్నవించారు. అనంతరం మంత్రి టిడిపి బలోపేతానికి సంబంధించి సూచించినట్లు తెలిపారు. కొత్తగా తెలుగుదేశంపార్టీలో ఎన్నికైన అధ్యక్షులు, ప్రదాన కార్యదర్శులు సమర్థవంతంగా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని సూచించినట్లు తెలిపారు.

## ముందస్తు సంక్రాంతి వేడుకలు

ముందస్తు సంక్రాంతిని నిర్వహిస్తున్న దృశ్యం

**మదనపల్లె, జనవరి 9 ప్రభాతవార్త :**

సంక్రాంతి పండగను పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్, మల్లికార్జున సర్కిల్‌లో ముందస్తు సంక్రాంతి పండగ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఏజిఎం సురేష్, ఆర్ఐ శ్రీధర్‌లు హాజరయ్యారు. ఈ వేడుకలు ప్రిన్సిపాల్ ఆర్.విజయలక్ష్మి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజిఎం సురేష్ మాట్లాడుతూ సాంప్రదాయ పండగలు విద్యార్థుల్లో సంస్కృతి, క్రమశిక్షణ,ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. ఆర్ఐ శ్రీధర్ మాట్లాడుతూ విద్యాకార్యక్రమాలతో పండగలను అనుసంధానం చేయడంతో విద్యార్థుల్లో విలువలు పెరుగుతాయన్నారు. ప్రిన్సిపాల్ ఆర్.విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యతో పాటు సంస్కృతి కూడా విద్యార్థుల సమగ్ర వికాసానికి ఎంతో దోహదపడుతుందన్నారు. అనంతరం గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించే అలంకరణలు, రంగు రంగుల ముగ్గుల ప్రదర్శనలు, సాంప్రదాయ పాటలు, నృత్యాలు నిర్వహించి సంక్రాంతి పండగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ వేడుకల్లో హైస్కూల్ డీన్ నూర్ మహమ్మద్, సి.బ్యాచ్ ఇన్‌చార్జ్ వెంకటేష్, ఏఓ రమేష్, ప్రైమరీ ఇన్‌చార్జ్ సిద్దిక్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆకర్షణకులోనయితే భవిష్యత్తు అంధకారమే

**చౌడేపల్లి, జనవరి 9 ప్రభాతవార్త**

అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

యువతీ, యువకులు ఆకర్షణకు లోనయితే వారి భవిష్యత్తు అంధకారమవుతుందని ఎస్ఐ నాగేశ్వరరావు అన్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీసులు, శక్తి టీముల ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలు, సైబర్ నేరాలు, ఫోక్సో చట్టం, శక్తి యాప్‌లపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థి దశ నుంచి చట్టాలపై అవగాహన వుండాలన్నారు. చదువు ద్వారా వ్యక్తిగత స్థాయిని పెంచుకొని, తల్లిదండ్రులకు ఆర్థికంగా భారం కారాదన్నారు. గుట్కా, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చదువు పట్ల ఏకగ్రత కల్గివుండాలన్నారు. శక్తియాప్ ఉపయోగాలు, అత్యవసర సమయాల్లో 1930, 112, 1098 నంబర్ల గురించి తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ జయప్రకాష్, ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి బాలాజీ, మదనపల్లి శక్తి టీమ్ సభ్యులు మునికుమార్ నాయక్, మణికంఠ, వినుకుమారి, విద్యార్థులు, పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ఆర్ కాలనీకి శుద్ధజల యంత్రం మంజూరు

**చౌడేపల్లి, జనవరి 9 ప్రభాతవార్త**

మండలంలోని దిగువపల్లి పంచాయతీ రామకృష్ణారెడ్డి(ఆర్ఆర్)కాలనీకి శద్ధజల యంత్రం మంజూరు అయినట్లు ఎంపిడిఓ లీలామాధవి తెలిపారు. కాలనీలో ఇటీవల బోరు వేయడంతో నీరు సమృద్ధిగా పడ్డాయి. దీంతో జడ్పీనిధులు రూ. 4.99లక్షలతో ఆర్ఓఆర్ ప్లాంటు మంజూరైంది. ఈనెల 10నుంచి విబీ రామ్‌జీ ఉపాధి పనులపై సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ లీలామాధవి తెలిపారు. ఈమేరకు స్థానిక కార్యాలయంలో తనిఖీ సిబ్బందితో సమీక్షా సమావేశం జరిగింది. మొత్తం 1162పనులకు సుమారు రూ. 6కోట్లకు చెందిన వాటిని తనిఖీలు చేస్తారన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలకు నిలయం సంక్రాంతి

**గాలివీడు, జనవరి 9(ప్రభాతవార్త):**

భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు నిలయం అని మండల కేంద్రంలోని రవిచంద్ర సీబీఎస్ఈ స్కూల్, గౌతం ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం షింటో ఇమ్మానెయుల్, సైజుథామస్‌లు పేర్కొన్నారు. ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా శుక్రవారం పాఠశాలలో ఘనంగా సంక్రాంతి ఉత్సవాలను నిర్వహించారు. అన్ని తరగతులకు చెందిన విద్యార్థులు ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు. అనంతరం భోగి మంటలను వేసి విద్యార్థులందరినీ ఉత్సాహపరిచారు. అన్ని తరగతులకు చెందిన విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన

**గాలివీడు, జనవరి 9(ప్రభాతవార్త):**

మండల కేంద్రంలోని కుమ్మరపల్లి క్రాస్ నుండి బలిజపల్లె అసర్ల గంగమ్మ గుడి వరకు దాదాపు రూ. 1.56 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సిమెంట్‌రోడ్డుకు శుక్రవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోదరుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ దారిలో సిమెంట్ రోడ్డు నిర్మాణం జరిగితే గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని, వ్యవసాయ ఉత్పత్తుల తరలింపుకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శక్తిస్వరూపిణీకి రాహుకాలాభిషేకం

**బోయకొండ(చౌడేపల్లి), జనవరి 9 ప్రభాతవార్త**

శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మకు రాహుకాలాభిషేకాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయాన్నే అమ్మవారికి విశేషాభిషేకం, అలంకరణ గావించారు. రాహుకాల సమయంలో దంపతుల సమక్షంలో వేద ఆలయ అర్చకులు, పండితులు గోవర్ధనశర్మల ఆధ్వర్యంలో జరిగిన అభిషేకం భక్తులను అలరించింది. అనంతరం పాత కళ్యాణకట్ట భవనంలో అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు. పలమనేరు నవీన్‌కుమార్ అతని మిత్రబృందం అన్నదానానికి కూరగాయలను విరాళంగా అందించారు. ఆలయ ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం, అర్చక, అధికార, సిబ్బంది సేవలందించారు.

## ఫైడేని డ్రైడేగా పాటించాలి

**బద్వేలు, జనవరి 9, ప్రభాతవార్త**

పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గుంతపల్లి వార్డు సచివాలయం నందు డాక్టర్ వై. శ్రీనివాసులు వైద్యాధికారి, ఉప ఆరోగ్య విద్యాధికారి బి. వెంగయ్య,సిద్ధవటం మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు వీరి ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమము జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ప్రతి కుటుంబము ప్రతి ఒక్కరూ ఫ్రైడే డ్రై డే పాటించాలని గ్రామ మరియు వార్డు ప్రజలకు తెలియపరిచారు. బి.వెంగయ్య మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత పాటించడం వలన ఆ వ్యక్తికి ఆ కుటుంబానికి ఎటువంటి వ్యాధులు వ్యాపించవన్నారు. ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ స్క్రబ్ టైఫస్ బ్యాక్టీరియా గురించి గ్రామ వార్డు ప్రజలకు ఈ జ్వరం రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు చర్యలను గురించి తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్స్ శ్రీరామయ్య వి.జనార్దన్ రావు మాట్లాడుతూ కీటక జనిత వ్యాధులు గురించి,దోమలు ఉత్పత్తిఅయి ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగించి గ్రామ మరియు వార్డ్ ప్రజలకు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలోఆరోగ్య కార్యకర్త శివకుమారి మరియు ఆశా కార్యకర్తలు నిర్మల జయమ్మ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రశ్నిస్తే గొంతుకలను అణిచివేయాలని చూస్తారా

**ఎడ్యుకేషన్ జనవరి 9 ప్రభాతవార్త :**

రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని విద్యార్థి యువజన సంఘాల నాయకులపై పెట్టిన రౌడీషీట్లను ఎత్తివేయాలని విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో కడప కలెక్టరేట్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దలపల్లె ప్రభాకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి లింగదారి చంద్ర, వైయస్సార్ఎస్యు జిల్లా అధ్యక్షులు గురుసాయిదత్త, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, ఏఐఎస్బి రాష్ట్ర అధ్యక్షులు తగిలి రాజేంద్ర, పిఎస్‌యు జిల్లా కార్యదర్శి గోపి మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు హామీల భాగంగా ఉద్యోగాలు కల్పిస్తాం, ఉపాధి అవకాశాలు ఇస్తాం నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి గెలిచి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న కూడా నిరుద్యోగుల ఊసే పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని తక్షణమే విద్యార్థి యువజన నాయకులపై పెట్టిన రౌడీషీట్లు ఎత్తివేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బత్తల శివతేజ కార్యదర్శిలు బత్తల అరుణ్, పీటర్ ఏఐవైఎఫ్ నాయకులు నాగరాజు, వైయస్సార్ ఎస్ యు సందీప్ రెడ్డి,గుమ్మల సాయి కుమార్ రెడ్డి,శివ రెడ్డి,అబ్దుల్ జబ్బార్ పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం రైతు ప్రగతికి సోపానం

**తంబళ్లపల్లె జనవరి 9 ప్రభాతవార్త ః**

నేటి పర్యావరణం కాలుష్య నివారణకు భవిష్యత్తులో ప్రకృతి వ్యవసాయమే రైతులకు ప్రగతి సోపానాలుగా నిలుస్తాయని ఎపిఎం గంగాధర్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ రఘునాథ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై మహిళా సంఘాలకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఏవో థామస్ రాజా ప్రతి ఒక్కరికి ప్రకృతి వ్యవసాయ పంటల ఆహారమే ఆరోగ్యకరమన్నారు. రఘునాథ్ ప్రకృతి వ్యవసాయ ప్రాముఖ్యత, నీరు, పర్యావరణ పరిరక్షణ, వనరుల ఉపయోగం, ఆరోగ్యకరమైన ఆహారం పై సుదీర్ఘ సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల డైరీ ఏపిఎం సుజాత,ఎన్ఎఫ్ఏ సునీత, ఎఫ్ఎంటి రాజు, ఎన్ఎఫ్ఎఫ్ రుక్మిణి, ఐసిర్ పిలు నిజాముద్దీన్, రెడ్డప్ప, శారద, సిద్ధమల్లు, సుజాత, సునీత, పద్మజ, సుకన్య, అర్షియాభాను, బయ్యమ్మ, సిసిలు కత్తి నరసింహులు, రమణ, ఆదిలక్ష్మి, సంఘ మిత్రలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్కు అంతరాయం

**తొండూరు జనవరి 9 ప్రభాతవార్త :**

మండలంలో 10.01.2026వ తేదీ, 2వ శనివారం ఉదయం 09.00 గంటల నుండి మధ్యాహ్నం 13:00గంటల వరకు మల్లెల సబ్స్టేషన్ నుండి11కెవి కోరావానిపల్లి, తొండూరు సబ్ స్టేషన్ నుండి తొండూరు టౌన్ మరియు సంతకోవూరు సబ్ స్టేషన్ నుండి సంతకోవూరు రూరల్ ఫీడర్లలో ట్రీ కటింగ్ పనుల కారణంగా ఆ ఫీడర్ల పరిధిలోని కోరవానిపల్లి, బూచుపల్లి, తొండూరు, సంతకోవూరు రూరల్ గ్రామములో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది.దయచేసి ప్రజలు మరియు రైతులందరూ సహకరించవలసినదిగా కోరుతున్నాను. కావున రైతులందరూ తమ యొక్క పనులకు అంతరాయానికి చింతిస్తున్నాను అని విద్యుత్ ఏఈ వి.బాలసంజీవులు తెలిపారు.

## ముందస్తు సంక్రాంతి సంబరాలు

**తొండూరు జనవరి 9 ప్రభాతవార్త:**

సంతకొవ్వూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం సంప్రదాయ రంగులతో కళకళలాడింది. విద్యార్థులు రంగవల్లులు (ముగ్గులు) వేసి సంక్రాంతి శోభను ప్రతిబింబించారు. బోగి పండుగను గుర్తు చేస్తూ బోగి మంటలు వెలిగించి, వాటి చుట్టూ విద్యార్థులు ఆనందంగా నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మన సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడం, పండుగల ప్రాముఖ్యతను తెలియజేయడం లక్ష్యంగా ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు ప్రసాద్, భారతి పాల్గొన్నారు. సంక్రాంతి సంబరాలు విద్యార్థులకు ఆనందం, ఉత్సాహాన్ని కలిగించాయని తల్లిదండ్రులు, గ్రామస్థులు ప్రశంసించారు.

## అక్షరాల ఆలయానికి వందేళ్లు

**నందలూరు జనవరి 9 ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంతంలో విద్యా దీపాన్ని వెలిగిస్తూ వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తులకు బాటలు వేసిన నాగిరెడ్డి పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వందేళ్ల ఘన చరిత్రను పూర్తి చేసుకుంది. 1926లో స్థాపితమైన ఈ పాఠశాల 2026 నాటికి శతాబ్ది గడప దాటిన సందర్భంగా ఈనెల 11వ తేదీ ఆదివారం పాఠశాల ఆవరణలో శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ శతాబ్ది వేడుకలకు పూర్వ విద్యార్థులు, గతంలో ఈ పాఠశాలలో సేవలందించిన ఉపాధ్యాయులు, విద్యాభిమానులు హాజరై వేడుకలను విజయవంతం చేయాలని వారు కోరారు.

## జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు

**సిద్ధవటం జనవరి 9 ప్రభాతవార్త**

మండలంలోని భాకరాపేట ఎన్టీఆర్ ప్లే గ్రౌండ్లో మండల ఎస్సై మహమ్మద్ రఫీ 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల కార్యక్రమం నిర్వహించి రహదారులపై ప్రమాదాలు అరికట్టేందుకు ప్రజలకు అవగాహన నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై మహమ్మద్ రఫీ శుక్రవారం మాట్లాడుతూ కడప జిల్లా ఎస్పీ ఆదేశాలతో డి.ఎస్.పి సూచనల మేరకు రహదారులపై ప్రమాదాలు అరికట్టేందుకు అవగాహన నిర్వహించామని ద్విచక్ర వాహదారులు ప్రమాదాలు అరికట్టేందుకు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని నేషనల్ హైవే రోడ్డుపై ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు సింగల్ విండో అధ్యక్షులు దశరథనాయుడు టిడిపి మాజీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి స్థానిక పోలీసులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలకు డాక్టరేట్‌కు

**నందలూరు జనవరి 9 ప్రభాతవార్త :**

"మానవసేవే మాధవసేవ, సేవే మార్గం సేవే లక్ష్యం" అనే సంకల్పంతో లయన్ క్లబ్, వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న విస్తృత సేవా కార్యక్రమాలకు గాను కుర్ర మణి యాదవ్‌ను చానియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ (ఢిల్లీ) డాక్టరేట్‌కు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల 11వ తేదీన ఢిల్లీలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో డాక్టరేట్ పురస్కార పత్రం, మెడల్, మెమొంటోలను బహుకరించనున్నట్లు చెప్పారు. ఈ గౌరవంతో తనపై బాధ్యత మరింత పెరిగిందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తానని ఆయన పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు స్పీకర్లు వితరణ

**తొండూరు జనవరి 9 ప్రభాతవార్త:**

ఇనగలూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలకు పూర్వ విద్యార్థి 15000 విలువైన స్పీకర్లను విరాళంగా ఇచ్చిన కుడుముల మధుసూదనరెడ్డి, ఇతను అదే స్కూల్ నందు విద్యాబుద్ధులు నేర్చుకొని చదువుకున్న కృతజ్ఞతకు తన వంతు సహాయముగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ కూడా తాము చదువుకున్న పాఠశాలకు ఏదో ఒక విధముగా వారికి తోచిన సహాయమును వస్తురూపేనా ఇవ్వడం వలన పాఠశాలల అభివృద్ధి చెంది రాబోవు విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కలుగుతాయని తెలియజేశారు. అనంతరం కుడుముల మధుసూదనరెడ్డికి పాఠశాల ఉపాధ్యాయులు సన్మానం చేశారు.

## సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

**కురుబలకోట జనవరి 9 ప్రభాతవార్త**

సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగని అంగలు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి అన్నారు. శుక్రవారం అంగళ్ల జడ్పీ హైస్కూల్లో హెడ్మాస్టర్ నాగలక్ష్మి, దిగువబాయిపల్లి ఎంపీపీ పాఠశాల హెడ్మాస్టర్ నస్రీన్, దిగివబోయిపల్లి అంగన్వాడి కేంద్ర టీచర్ రామ తులసి లు ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులకు సంక్రాంతి పండుగ గురించి అవగాహన కల్పించారు. సంక్రాంతి పండుగను పొంగల్ ,పెద్దల పండుగని కూడా పిలుస్తారని గుర్తు చేశారు. పండుగ జనవరి నెలలో వస్తుందని రైతుల చేతికి పంట వస్తుందన్నారు. ముగ్గుల పోటీలు విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో టీచర్లు వీరభద్ర, గుర్రప్ప,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ సెలక్షన్స్

**ప్రొద్దుటూరు అర్బన్ జనవరి 9 ప్రభాతవార్త**

స్థానిక యోగివేమన వైయస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో హైదరాబాద్‌కు చెందిన యత్వ ఎనర్జీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు కళాశాలలోని ఫైనల్ ఇయర్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు వ్రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ ఆధారంగా నియామకాలు చేపట్టారు. ఈ ఇంటర్వ్యూలలో 9 మందిని టెస్ట్ ఇంజనీర్లు ఎంపిక చేసుకున్నారు. హైదరాబాదుకు చెందిన కంపెనీ ప్రతినిధులు శ్రీనాథ్ మరియు రాంబాబుల ఆధ్వర్యంలో ఈ ఎంపికలు నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ప్రొఫెసర్ జయ చంద్ర రెడ్డి, ఫాకల్టీ ఆఫ్ ఇంజినీరింగ్ డీన్ నాగరాజు అభినందించారు. ఈ కార్యక్రమం అంతయు ప్లేస్మెంట్ అధికారి హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో అకడమిక్ కన్సల్టెంట్స్ నాయుడు, శ్రీహరిల సహకారముతో ఈ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులను టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్ మెంబర్స్ అభినందించారు.

## జయంతి వేడుకలకు అనుమతివ్వండి

**రామసముద్రం జనవరి 9 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో ఈనెల 11నజరిగే స్వాతంత్ర సమర యోధులు, బ్రిటిష్ వారిని గడగడ లాడించిన వీరుడు వడ్డే ఓబన్న జయంతి నిర్వహించేందుకు అనుమతులు ఇవ్వాలని ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమాన్ని శాంతియుతంగా, నియమ నిబంధనల ప్రకారం నిర్వహిస్తామని ఎస్సై కి చెప్పారు,పోలీస్ కార్యాలయం, తాహిసీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాలకు వడ్డే ఓబన్న చిత్రపటాలను అందజేశారు. ఈ సమావేశంలో ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి, వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

**రామసముద్రం జనవరి 9 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం వారి ఆదేశాల మేరకు నాబార్డ్ సౌజన్య సహకారంతో మదనపల్లి రీజియన్ పరిధిలో రామసముద్రం బ్యాంక్ బ్రాంచ్ ఆధ్వర్యంలో రామసముద్రం జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లు, మండల కేంద్రంలో

# ఆటుపోట్లు అధిగమించే హీరోగా ఎదిగా

మాట్లాడుతున్న హ్యాపీ డేస్ హీరో నిఖిల్ సిద్ధార్థ

అలరించిన అమ్మాయిల నృత్య ప్రదర్శ

డాన్స్ తో అబ్బాయిల జోష్

రాజంపేట,జనవరి 9 ప్రభాతవార్త

సినీ జీవితంలో ప్రారంభ దిశలో ఎన్నో అటు పోట్లు ఎదుర్కొని, సవాలను వైఫల్యాలను అధిగమించే హీరో స్థాయికి ఎదిగానని హ్యాపీ డేస్ హీరో నిఖిల్ సిద్ధార్థ పేర్కొన్నారు. విద్యార్థులు ఒకరితో పోల్చుకోకూడదని తామే నిజమైన హీరోలుగా భావించి ఉన్నతస్థానానికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. స్థానిక అన్నమాచార్య కాలేజీ వార్షికోత్సవ ముగింపు వేడుకల్లో నిఖిల్ సిద్ధార్థ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం జీవితంలో ఎంత ముఖ్యమో వివరించారు. తన జీవిత ప్రయాణంలో పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర కృషి తనను ఈ స్థాయికి చేర్చాయని తెలిపారు. ప్రారంభ దశలో ఎదురైన సవాళ్లు, వైఫల్యాలే తనను మరింత బలంగా తీర్చిదిద్దాయని చెప్పారు. విద్యార్థులు ఇతరులతో పోల్చుకోవడం కాకుండా, తమలోని ప్రతిభను గుర్తించి నిరంతరం మెరుగుపరుచుకోవాలని సూచించారు. చదువుతో పాటు సామాజిక బాధ్యతను కూడా అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. యువత ఆలోచనలే దేశ భవిష్యత్తును నిర్దేశిస్తాయని పేర్కొన్నారు. విలువలు, వినయం, మానవీయత కలిగిన వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. లక్ష్యం పట్ల నమ్మకం ఉంటే ఏ సాధనైనా సాధ్యమేనని భరోసా ఇచ్చారు. ఆయన ప్రసంగం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపడంతో పాటు కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

## రాజు హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు

రాజంపేట, జనవరి 9 ప్రభాతవార్త

రాజంపేట రాజు హై స్కూల్లో శుక్రవారం సంక్రాంతి ముందస్తు సంబరాలు నిర్వహించారు. నేటి నుంచి సెలవులు ప్రకటించిన నేపథ్యంలో ముందస్తుగా విద్యార్థులతో సంక్రాతి సంబరాలను నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణతో హరిదాసు వేషధారణ, భోగి పళ్ళు పోసి ఆశీర్వదించడం, రంగవల్లులు, ఇతర కార్యక్రమాలు నిర్వహించారు. భోగి మంటలు వేసి సందడి చేశారు. అమ్మాయిలు గొబ్బియల పాటలు పాడి అలరించారు. ఈ కార్యక్రమంలో రాజు విద్యా సంస్థల సీఈవో రఘు రామరాజు, ప్రధానోపాధ్యాయుడు మోహన్ రెడ్డి, జ్యోతి, విజయ,తెలుగు పండితుడు రామ సుబ్బారెడ్డి, సోనీ, ఫర్హానా, హైస్కూల్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే సరస్వతీపురంలో శ్రీ విద్యాని కేతన్ పాఠశాలలో దస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. విద్యార్థులు గాలిపటాలను ఎగరవేసి కేరింతలు కొట్టారు.

## రైతు సంక్షేమం కోసమే టిడిపి

గుర్రంకొండ, జనవరి 9, ప్రభాతవార్త

రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీ రైతు సంక్షేమంకోసమే పనిచేస్తుందని ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రైతులకు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పాసుపుస్తకాలకు మాజీ ముఖ్యమంత్రి ఫోటో వేయించుకొన్నారని దీంతో రాష్ట్రంలో తీవ్ర వ్యతిరేకత మొదలైందని, దీంతో గత ఎలక్షన్‌లో ఘోరంగా సీట్లు మూటకట్టుకుందని అన్నారు. అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాజముద్రతో కలిగిన పాసుపుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు నాయిని జగదీష్‌కుమార్, సింగిల్‌విండో అధ్యక్షులు ఎమ్‌ఎల్‌ఎన్ మూర్తిరావు, సర్పంచ్ మేకల చలపతి, నాయకులు క్లస్టర్ ఇన్‌ఛార్జ్ యస్. మురళికృష్ణ, యన్. రెడ్డెప్ప రెడ్డి, మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ నౌషాద్‌అహ్మద్, మార్కెట్‌కమిటి డైరెక్టర్ బయారెడ్డి, పగడాల శ్రీనివాసులు, రెడ్డిశేకర్, ఆనంద, చలపతి, మహాత్మారెడ్డి, సుంకర శేకర్, రామకృష్ణ, రామాంజులు, జయసూర్య, రమన, వెంకటరమన, యూనిట్ ఇన్‌ఛార్జ్ అనిల్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయాలను భావితరాలకు తెలపాలి

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 9 ప్రభాతవార్త

డీఎస్పీ పూతి భావన శుక్రవారం మండలంలోని లింగాపురంలో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొద్దుటూరు డి.ఎస్.పి పి. భావన, గౌరవ అతిథిగా రూరల్ సి.ఐ నాగభూషణ్ హాజరయ్యారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.వేంకటేశ్వరరెడ్డి, చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ పూర్వం నుంచి మనం కష్టపడి జీవించే వారిమని, కష్టాన్ని మరిచిపోవడానికి పండుగల పేరుతో అందరూ, ముఖ్యంగా ఈ సంక్రాంతి పండుగను మూడు రోజుల పాటు నిర్వహించుకోవడం ద్వారా మన సంస్కృతిని గుర్తు చేసుకోవడం అని అన్నారు. ముఖ్యఅతిథి భావన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ రైతులకు గౌరవం కలిగించేది మరియు కుటుంబానికి ఆనందము, సమాజానికి శాంతి అని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో భోగిమంటలు, హరిదాసుల కీర్తనలు, గ్రామీణ ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ముఖ్యంగా విద్యార్థులు నిర్మించిన గుడిసెలు, రంగవల్లులు తిలకించి, వివిధ కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్వోడీలు, అధ్యాపకులు, విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణతో పాల్గొని విజయవంతం చేశారు.

## నారాయణ ఒలంపియాడ్ స్కూల్ నందు ముందస్తు సంక్రాంతి సంబరాలు

బద్వేలు అర్బన్, జనవరి 9, ప్రభాతవార్త

తెలుగు గంగా కాలనీలో ఉండే నారాయణ ఒలంపియాడ్ స్కూల్ నందు ముందస్తు సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. విద్యార్థిని విద్యార్థులు సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా నూతన వస్త్రాలతో ఎంతో ముచ్చటగా ముస్తాబయ్యారు. పాఠశాల ప్రాంగణమంతా మామిడి తోరణాలతో, రంగురంగుల పూలతో, ముత్యాల ముగ్గులతో, గాలిపటాలతో, హరిదాసు కీర్తనలతో మార్మోగింది. విద్యార్థిని విద్యార్థులు వివిధ జానపద గేయాలకు నృత్యాలు చేయడం అందర్నీ ఆకట్టుకుంది. పాఠశాల ప్రిన్సిపల్ రెడ్డి ప్రవీణ్ శర్మ మాట్లాడుతూ సంక్రాంతి మూడు రోజుల పండుగని సూర్యుడు ధనురాశిలో నుండి మకర రాశిలోకి ప్రవేశించడాన్ని మకర సంక్రాంతి అంటారని, రైతులు కొత్త ధాన్యాన్ని ఇంటికి తెచ్చే శుభముహూర్తం అని తెలియజేశారు. అనంతరం చిన్నారులకు తల పైన భోగి పండ్లు వేసి ఆశీర్వదించారు. పిల్లలు గాలిపటాలు ఎగురవేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గులపోటీలు మరియు గాలిపటాల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎ జి యం శ్రీనివాసులు , ప్రిన్సిపల్ రెడ్డి ప్రవీణ్ శర్మ అకాడమిక్ డీన్ నరసింహ, వైస్ ప్రిన్సిపల్స్ రఘురామిరెడ్డి,పావని, రాజేశ్వరి, భారతి, ఏ ఒ, శ్రీనివాసులు, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జీఎస్టీ 2.0తో ప్రజలకు మరింత ప్రయోజనం

### గుంటూరు సిజిఎస్టి ఆడిట్ కమిషనర్ ఆనంద్ కుమార్

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 9 ప్రభాత వార్త

గుంటూరు సిజీఎస్టీ ఆడిట్ కమిషనరేట్ కమిషనర్ ఆనంద కుమార్ శుక్రవారం స్థానిక బుశెట్టి కళ్యాణ మండపంలో ట్రేడ్, ఛార్టర్డ్ అకౌంటెంట్స్, అడిటర్స్ అండ్ ట్యాక్స్ ప్రాక్టీసనర్స్, ప్రొద్దుటూరు ఆదాయ, జీఎస్టీ పన్ను శాఖ ఆధ్వర్యంలో జీఎస్టీ 2.0 సంస్కరణలపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ 2017 జూలై 1 న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎక్సైజ్ ట్యాక్స్, సర్వీస్ ట్యాక్స్, వ్యాట్, సెన్ వాట్ క్రెడిట్ వంటి పలు రకాల పరోక్ష పన్నుల స్థానంలో గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ (జీఎస్టీ) ని ప్రవేశపెట్టి, దీనికి మంచి మరియు సులభ (గుడ్ అండ్ సింపుల్) ట్యాక్స్ గా పేర్కొన్నారని వివరించారు. అదే విధంగా జీఎస్టీ రావడం వలన పన్ను పై పన్ను చెల్లించే విధానానికి స్వస్తి పలికారని తెలిపారు. కాగా జీఎస్టీ 2.0 సంస్కరణల వలన జీఎస్టీ రాబడి తగ్గుతుందని భావించారని, కానీ జీఎస్టీ అధికారులు, అకౌంటెంట్స్, అడిటర్స్, ట్యాక్స్ ప్రాక్టీసనర్స్ సమిష్టి కృషితో జీఎస్టీ పన్ను చెల్లింపుదారులు 65లక్షల నుండి 1.43 కోట్ల మందికి పెరిగాయని, దీనికి తోడు పన్ను ఆదాయం పెరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో కడప ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ వైస్ ప్రెసిడెంట్ సాధు గోపాలకృష్ణ, ఆల్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రొద్దుటూరు ఉపాధ్యక్షులు సి.వి. సురేష్, పట్టణ ప్రముఖ ఆడిటర్ వరదరాజులు, జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్లు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫుడ్ ఫియస్టా

మైదుకూరు, జనవరి 09, ప్రభాతవార్త:

పిల్లలలో సృజనాత్మకతను పెంపొందిస్తూ సాంప్రదాయాలను పరిచయం చేస్తూ సెయింట్ జోసెఫ్ స్కూల్ ప్రాంగణంలో ఫుడ్ ఫియస్టా కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పట్టణ ఎస్సై చిరంజీవి, మ్యాక్ స్పీడ్ సి.ఎఫ్.ఓ లక్ష్మీ భార్గవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేరీ భర్త సుపీరియర్, లైజా రోజెస్ విచ్చేశారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న పట్టణ ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ పిల్లలను సాంప్రదాయాలకు అనుగుణంగా వారి ఆలోచన విధానాన్ని పెంపొందించే విధంగా ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నటువంటి మ్యాక్ స్పీడ్ యాజమాన్యాన్ని ప్రశంసించారు.పిల్లలలో సృజనాత్మకత శక్తిని పెంపొందించే కార్యక్రమాలు చేయడం మంచి పరిణామం అంతేకాకుండా పూర్వికులు తినే తిండిలో బలబద్ధకమైన ఆహారాన్ని తీసుకునే వారు ఇప్పుడు అటువంటి సాంప్రదాయాలను మళ్లీ పిల్లల్లో పునరుద్ధరించడం కోసం కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు.పిల్లల ఆహారపు అలవాట్లు పలు అంశాలపై తగు సూచనలు చేశారు.ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడం ద్వారా పిల్లల్లో ఆరోగ్యాన్ని పెంపొందించే పనిలో భాగంగా మ్యాక్ స్పీడ్ వారు ఈ కార్యక్రమాన్ని రూపొందించడం చాలా మంచి పరిణామం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. పట్టణ ఎస్సై చిరంజీవి, మ్యాక్ స్పీడ్ సి.ఎఫ్.ఓ లక్ష్మీ భార్గవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేరీ భర్త సుపీరియర్, లైజా రోజెస్, సెయింట్ జోసెఫ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మహిళా టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నకిలీ మద్యం కేసులో ఏడుగురికి బెయిల్

మదనపల్లె క్రైమ్, జనవరి 9 ప్రభాతవార్త.

అన్నమయ్య జిల్లా ములకలచెరువు నకిలీ మద్యం కేసులో ఏడుగురు నిందితులకు శుక్రవారం తంబళ్లపల్లె జూనియర్ సివిల్ జడ్జి కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ విషయాన్ని న్యాయవాది గఫార్ సాహెబ్ తెలిపారు. బెయిల్ పొందిన వారిలో A6 మణి మారన్, A7 ఆనందన్ శ్రీనివాసన్, A9 వేంకటేశన్ సురేష్, A12 కొడాలి శ్రీనివాస రావు, A14 నాగరాజు, A20 సుదర్శన్, A21 అప్రఫ్క ఉన్నారు. ఈ నకిలీ మద్యం కేసులో ఇప్పటివరకు మొత్తం 33 మందిపై పోలీసులు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు పేర్కొన్నారు

## పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ

పెండ్లిమర్రి, జనవరి 9, ప్రభాతవార్త:

మండలం పాతసంగటిపల్లిలో శుక్రవారం తహసీల్దారు అనురాధ రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఎలాంటి సమస్యలున్నా తమను సంప్రదించి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. రైతులు, ప్రజలు పాల్గొని పట్టాదారు పాసుపుస్తకాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నరసింహులు, సింగిల్ విండో అధ్యక్షుడు సురేంద్రనాథ్‌రెడ్డి, టీడీపీ నాయకులు చంద్ర ఓబుల్‌రెడ్డి, చంద్రాయుడు, రైతులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## రైతుల విజ్ఞాన యాత్ర

పెండ్లిమర్రి, జనవరి 9, ప్రభాతవార్త:

కడప వ్యవసాయ డివిజన్ పరిధిలోని 5 మండలాల రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మండల వ్యవసాయాధికారులు, గౌరవ సహాయ సంచాలకులు డా.లక్ష్మీ మాధవి ఆధ్వర్యంలో రైతు విజ్ఞాన యాత్ర మండలంలోని చెన్నంరాజుపల్లిలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేసే అన్ని రకాల ఉద్యాన మరియు వ్యవసాయ పంటలను వాటి సాగు విధానాలను రైతులకు క్షేత్రస్థాయిలో వివరించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేసే ఏటీఎం మోడల్, ఏ గ్రేడ్ మోడల్, ఎన్పీఎం షాపు తదితర క్షేత్ర ప్రదర్శనలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు వమీ యొక్క పొలంలో కానీ, పొలం చుట్టూ కానీ అంతర్ పంటలు మిక్చర్ క్రాసింగ్ పద్ధతిలో సహజసిద్ధంగా సాగు చేసి తద్వారా అధిక లాభాలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలను ప్రోత్సహించడానికి లీడ్ టోర్నమెంట్ ప్రారంభం

పీలేరు జనవరి 9 ప్రభాతవార్త:

ఏఎంసీ చైర్మన్ ను సన్మానిస్తున్న దృశ్యం

పీలేరు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం అట్టహాసంగా ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ పురం రామ్మూర్తి, డైరెక్టర్ గోళ్ళ కిషోర్ నాయుడు, ఖాదర్, వగళ్ల టిడిపి యూనిట్ ఇంచార్జ్ వెంకటరత్నం (వెంకీ). క్రీడా ప్రాంగణానికి చేరుకున్న ముఖ్య అతిథులను కార్యనిర్వహకులు స్వాగతం పలికి దుశ్శాలవాలతో సన్మానం చేశారు. అనంతరం ఇరుజట్ల సమక్షంలో టాస్ వేసి ఇరుజట్లను పరిచయం చేసుకొని బ్యాటింగ్ బౌలింగ్ ఆడారు. ఈ సందర్భంగా పురం రామ్మూర్తి మాట్లాడుతూ స్నేహపూర్వక వాతావరణంలో ఆటను ఆటగాను స్ఫూర్తిదాయకంగా ఆడాలని ఎటువంటి విభేదాలకు తావు లేకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలని అన్నారు. సంక్రాంతి వరకు జరిగే ఈ క్రికెట్ టోర్నమెంట్ మొదటి బహుమతి రూ.20000 రెండో బహుమతి రూ.15000 గా మాన్ అఫ్ ది మ్యాచ్ మ్యాన్ ఆఫ్ ది సిరీస్ సీల్డ్ బహుమానంగా ఇవ్వబడతాయని కార్యనిర్వహకులు చైతన్య శ్రీహరి, రెడ్డి శివ తెలిపారు.

## వార్త ఆధ్వర్యంలో బద్వేలులో నిర్వహించిన రంగవల్లుల కార్యక్రమ చిత్రమాలిక